www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 13 | మంగళవారం | 17, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## ఒకేరోజు ఏడు ఎయిర్ ఇండియా విమానాల రద్దు

- సాంకేతిక కారణాలతో రద్దు చేసినట్లు వెల్లడి

న్యూఢిల్లీ,జూన్ 17(వార్త వేదిక సూర్య): అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా దుర్ఘటన తర్వాత, మంగళవారం ఏకంగా 7 విమానాలను రద్దు చేశారు. రద్దు చేసిన విమానాల్లో 6 బోయింగ్ 787-8 డ్రీమ్ లైన్ విమానాలు ఉన్నాయి. ఇటీవల, అహ్మదాబాద్ లో ప్రమాదానికి గురైంది ఈ రకం విమానమే. ముందుగా, సాంకేతిక లోపాల కారణంగా అహ్మదాబాద్ -లండన్, ఢిల్లీ-పారిస్ విమానాలను మంగళవారం రద్దు చేశారు. దీని తర్వాత, లండన్-అమృత్‌సర్, బెంగళూర్-లండన్ విమానాలు కూడా రద్దయ్యాయి.



మిగతా 2లో..

## తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా

- తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష
- కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన

హైదరాబాద్,జూన్ 17(వార్త వేదిక సూర్య): పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుపడాలి, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనేది తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజాసింగ్ పునరు ద్ఘాటించారు. తానెప్పుడూ వ్యక్తిగత లబ్ధి లేదా పదవుల కోసం పని చేయలేదని స్పష్టం చేశారు. తన కృషి ఎప్పుడూ పార్టీని బలోపేతం చేయడం, పార్టీ ఆదర్శాలను అంకితభావంతో




మిగతా 2లో..

## యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి

- యోగా సందేశంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జూన్ 17(వార్త వేదిక సూర్య): యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెలకొల్ప డానికి కూడా తోడ్పడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు.



మిగతా 2లో..



## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి వివేక్

- కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా భేటీ

హైదరాబాద్,జూన్ 17(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు వివేక్ వెంకటస్వామి దంపతులు శాలువా కప్పి సత్కరించారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి కేబినెట్‌లో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంతో మంత్రి వివేక్ వెంకటస్వామి ముచ్చటించారు. సీఎం కూడా కాకా వెంకటస్వామితో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో పలు విషయాలను సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. రాష్ట్ర ఎకానమీకి అత్యంత కీలకమైన మైనింగ్ శాఖ బాధ్యతలను మంత్రి వివేక్ వెంకటస్వామికి సీఎం రేవంత్ రెడ్డి కేటాయించిన సంగతి తెలిసిందే. గనుల ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు కార్మికుల సంక్షేమం, ఉపాధి, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ లాంటి కీలక బాధ్యతలు ఆయనకు అప్పగించారు. వివేక్‌కు ఉన్న అనుభవం, రాజకీయ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ శాఖలను కేటాయించారు.

## 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

- అంతవరకు విశ్రమించేది లేదు
- రౌంట్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత



మెదక్,జూన్ 17(వార్త వేదిక సూర్య): బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్ధంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత

మిగతా 2లో..

# ట్యాపింగ్ ఆపరేషన్?

## దాదాపు వెయ్యిమంది ఫోన్లుట్యాపింగ్ చేసిన కేసీఆర్ సర్కార్

- జాబితాలో తెలంగాణతోపాటు ఏపీ నేతల ఫోన్లు కూడా!
- ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కదలికలు, సంభాషణలపై నిఘా
- ఎప్పటికప్పుడు ఆ వివరాలు నాటి ఏపీ సీఎం జగన్‌కు..
- తవ్వుతున్న కొద్దీ బయటపడుతున్న ప్రభాకర్‌రావు లీలలు
- నేడు ఆయనను మరోసారి విచారించనున్న సిట్
- ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది
- నిర్ధారించుకునే ప్రయత్నంలో అధికారులు
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, గాలి అనిల్‌కుమార్, గద్వాల నేత సరిత వాంగ్మూలాల నమోదు
- కెసిఆర్, కెటిఆర్‌లు సిగ్గుతో తలదించుకోవాలి
- సంబంధిత అధికారులను శిక్షించాల్సిందే: మహేశ్‌గౌడ్
- నేడు సిట్ ముందుకు బీజేపీ నాయకులు!



హైదరాబాద్,జూన్ 17(వార్త వేదిక సూర్య): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సరిహద్దులు దాటింది. తెలంగాణలోని సొంత పార్టీ సహా అన్ని రాజకీయ పార్టీల నాయకుల ఫోన్లతోపాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొందరు రాజకీయ నేతల ఫోన్లనూ ట్యాప్ చేసినట్టు సమాచారం. తన ఫోన్‌ను తెలంగాణ ఎస్ఐబీ అధికారులు ట్యాప్ చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గతంలోనే ఆరోపించారు. షర్మిల ఫోన్‌తోపాటు ఆమె ఎవరెవరితో మాట్లాడుతుంటే వారందరి ఫోన్లను కూడా ఎస్ఐబీ అబ్జర్వేషన్‌లో పెట్టిందని సిట్ విచారణలో వెల్లడైనట్టు సమాచారం. షర్మిలకు సంబంధించి ఒక కోడ్‌నేమ్ వాడారని.. ఆమె కదలికలు, సంభాషణలను రికార్డు చేసి, నాటి ఏపీ సీఎం వైఎస్ జగన్‌కు పంపించారని తెలిసింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేసే ద్వితీయ శ్రేణి నేతలు మొదలు రాష్ట్ర నాయకత్వం వరకు ఫోన్లను ట్యాప్ చేశారని.. నెలల తరబడి అబ్జర్వేషన్‌లో పెట్టారని సిట్ గుర్తించినట్లు సమాచారం. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రతిపక్ష నేతలతోపాటు సొంత పార్టీల నేతలు, పలువురు జడ్జీలు, ఇతరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఫోన్లు ట్యాప్ అయిన రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, జర్నలిస్టులు, ఇతరుల వాంగ్మూలాలు తీసుకుంటున్నారు. మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, గద్వాలకు చెందిన కాంగ్రెస్ నాయకురాలు సరిత, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి వాంగ్మూలాన్ని సిట్ అధికారులు నమోదు చేశారు.

### ఎవరి ఆదేశాలతో ఆధారాల ధ్వంసం?

అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రత్యేక వార్ రూములు ఏర్పాటు చేసి ఫోన్ ట్యాపింగ్ చేసిన సమాచారాన్ని.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తోందని స్పష్టమైన వెంటనే ప్రభాకర్‌రావు తన శిష్యుడు ప్రణీత్‌రావు ద్వారా ధ్వంసం చేయించినట్టు ఇప్పటికే వెల్లడైంది. అయితే డేటా ధ్వంసానికి ముందు ఏం జరిగింది? ప్రభాకర్‌రావు, ఆయన బృందం ఎవరెవరితో ఫోన్‌లు మాట్లాడారన్న అంశాలను తేల్చేందుకు సిట్ అధికారులు వారి కాల్‌డేటా, టవర్ లోకేషన్ల విశ్లేషణ ద్వారా ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. ఇప్పటివరకు మూడు విడతలు సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్‌రావు.. నాటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను పనిచేశానని చెప్పినట్టు తెలిసింది. ఈ క్రమంలో మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి, నాటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, నాటి హోంశాఖ కార్యదర్శి రవిగుప్తా నుంచి సాక్షులుగా వాంగ్మూలాలను నమోదు చేయాలని సిట్ అధికారులు భావిస్తున్నట్టు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమంతా మావోయిస్టులపై నిఘా పేరిట జరిగిన రాజకీయ ఆపరేషన్ కావడంతో... ప్రభాకర్‌రావుకు ఏ నాయకులు ఈ ఆదేశాలు ఇచ్చారన్నది తేల్చడానికి సిట్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. నాటి సీఎం కేసీఆర్, అప్పటి మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుల ప్రోద్బలంతోనే ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే ప్రభాకర్‌రావు ఇప్పటివరకు విచారణలో కేసీఆర్ పేరుగానీ, మరెవరి పేర్లుగానీ బయటపెట్టలేదని సమాచారం.

### నేడు నాలుగోసారి ప్రభాకర్‌రావు విచారణ

ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు బుధవారం నాలుగోసారి సిట్ ముందు విచారణకు హాజరవుతున్నారు. ఈ కేసులో అరెస్టయిన ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధాకిషన్‌రావు, తిరుపతన్నను మరోసారి విచారించేందుకు.. అవసరమైతే వీరందరినీ కలిపి ఒకేసారి ప్రశ్నించేందుకు సిట్

మిగతా 2లో..

## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

- పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు
- ఉచిత కరెంట్ అప్పులు కూడా నెత్తిన వేశారు
- డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం
- భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం
- సౌర విద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి, (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి

మిగతా 2లో..



## బనకచర్లపై సర్కారు రచ్చబండ

- బనకచర్లపై బుధవారం సచివాలయంలో సమావేశం
- ముఖ్య అతిధులుగా పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రత్యేక అతిధులుగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు ఆహ్వానం
- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్‌లకు స్వయంగా మంత్రి ఉత్తమ్ ఫోన్
- లోకసభ, రాజ్యసభ సభ్యులను ఆహ్వానించిన మంత్రి ఉత్తమ్
- గోదావరి-బనకచర్లపై తదుపరి చర్యలకు కార్యాచరణ ప్రణాళికకు సన్నాహాలు : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్: గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును మరింత గట్టిగా ప్రతి ఘటించడంతో


మిగతా 2లో..

## గోదావరి మిగులు జలాలతో బనకచర్ల

- సముద్రంలో కలిసే నీటినే వినియోగించేలా ప్లాన్
- ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు: రామానాయుడు

అమరావతి,జూన్ 17(వార్త వేదిక సూర్య): గోదావరి వరదల వల్ల ఎపికే ఎక్కువ నష్టం అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసమే కేంద్రానికి లేఖ రాశాం అని అన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. వరదల వల్ల నష్టపోతున్న ఎపికి.. నీళ్లు ఉపయోగించుకునే హక్కుఉందని చెప్పారు. గోదావరి నీళ్లు నిరుపయోగంగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎగువ నీటి అవసరాలు తీరిన తర్వాతే బనకచర్లకు నీళ్లు వృథాగా పోతున్నాయని ఆ నీళ్లనే బనకచర్లకు వాడుకుంటాం అని తెలియజేశారు. రాజకీయ లబ్ది కోసమే బనకచర్లపై వైసిపి విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రాలకు నష్టం లేదని అన్నారు. బనకచర్లపై అనవసర రాద్దాంతం చేస్తున్నారని, ప్రాజెక్టుపై అనుమానాలు అవసరం లేదు అని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోలవరం-బనకచర్ల

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఒకేరోజు ఏడు ఎయిర్ ఇండియా విమానాల రద్దు

(మొదటి పేజీ తరువాయి)

మా ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాము మరియు వీలైనంత త్వరగా వారిని వారి గమ్యస్థానానికి చేర్చడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాము. మేము హోటల్ వసతిని అందిస్తున్నాము. ప్రయాణీకులు రద్దు చేసుకుంటే ఉచిత రీషెడ్యూలింగ్‌పై పూర్తి వాపసులను కూడా అందిస్తున్నాము' అని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. గత వారం అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో 242 మందిలో ఒకరు మినహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. విమానం డాక్టర్స్ హాస్టల్‌పై కుప్పకూలడంతో నేలపై చుట్టుపక్కల ఉన్న 33 మంది వరకు మరణించారు.

## తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా

(మొదటి పేజీ తరువాయి)

పనిచేయడంపైనే తాను దృష్టి పెట్టానని అన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. పార్టీలో అందరికీ తగిన గౌరవాన్ని ఇస్తూ, ఈ విషయంపై తాను నేరుగా స్పందించాలనుకుంటున్నానని తెలిపారు. తన ఉద్దేశ్యం ఎప్పుడూ సరళంగా, నిష్కల్మషంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనను రాజాసింగ్ విడుదల చేశారు. అయితే, తెలంగాణలోని అన్ని 119 నియోజకవర్గాల్లో ఎలా విజయం సాధించ డానికి బదులుగా, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, తనను విడదీసి, అడ్డంకులు సృష్టిస్తున్నారని.. అయినప్పటికీ తాను పార్టీకి అంకితమైన, నిస్వార్థ సేవ చేశానని రాజాసింగ్ చెప్పారు. పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభమని రాజాసింగ్ ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డానని గుర్తుచేశారు. ఈ రోజు తాను తన కోసం కాకుండా, పార్టీ ఐక్యతకు, అదే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న లక్షలాది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవటం కోసం మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. కిషన్‌రెడ్డి తమకు కొంత సమయం కేటాయించాలని కోరారు. తాను, పార్టీ సహచరులు మీతో వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. కిషన్‌రెడ్డి ఎక్కడైనా, ఎప్పుడైనా సమావేశం నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పార్టీని విభజించడానికి కాదని, ఐక్యతను తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ నిజమైన లక్ష్యాన్ని మనం మరచిపోకూడదని చెప్పారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అవసరమని అన్నారు. వ్యక్తిగత విభేదాలను విడిచిపెట్టి, ఐక్యంగా పని చేద్దామని రాజాసింగ్ కోరారు.

## యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించుకోబోతున్నాం. గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోంది. అది మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా.. ఒక భూమి.. ఒక ఆరోగ్యం..' అనే థీమ్‌తో జరుపుకోబోతున్నాం' అని ప్రధాని పేర్కొన్నారు.

## 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి లేదని తెలిపారు ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి
జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇదిలావుంటే కవిత పర్యటనకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డిలు దూరంగా ఉన్నారు.

## ట్యాపింగ్ ఆపరేషన్?

(మొదటి పేజీ తరువాయి)

సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది. ప్రభాకర్‌రావు ఎవరు చెబితే ఫోన్ ట్యాపింగ్ చేశారన్న అంశాన్ని బుధవారం నిర్ధారించుకోవాలని అధికారులు సిద్ధమైనట్టు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రభాకర్‌రావు ఆదేశాలతో కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లను ప్రణీత్ బృందం ట్యాప్ చేసి, ఆ సమాచారాన్ని భుజంగరావుకు చేరవేసిందని, ఆయన ఈ సమాచారాన్ని బీఆర్ఎస్ నాయకత్వానికి అందించేవారని సిట్ విచారణలో గుర్తించినట్టు తెలిసింది. ఇక కొందరు వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాప్ చేసి, బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసిన ఆరోపణలనూ తేల్చడంపై సిట్ దృష్టి పెట్టినట్టు సమాచారం. ఈ మేరకు నిందితుల బ్యాంకు లావాదేవీలు, వారి సన్నిహితులు, బినామీల లావాదేవీలను సైతం పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

### నేడు సిట్ ముందుకు బీజేపీ నేతలు!

ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం నమోదు కోసం బీజేపీ నేతలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావులను బుధవారం విచారణకు రావాలని సిట్ పిలిచినట్టు సమాచారం.
అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ఫోన్లను ప్రభాకర్‌రావు బృందం ట్యాప్ చేసిందని.. ఆర్థిక సాయం అందకుండా అడ్డుకోవడంతోపాటు వ్యూహాలను తెలుసుకోవడం కోసం ప్రత్యేకంగా నిఘా పెట్టిందని బీజేపీ నేతలు గతంలోనే ఆరోపించారు. కాగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జెడ్పీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు పట్లోళ్ల మహిపాల్‌రెడ్డి డ్రైవర్ జగదీశ్వర్‌ను వాంగ్మూలం నమోదు కోసం పిలిచినట్టు సమాచారం.

### రాజకీయ కుట్రతోనే ట్యాపింగ్: మహేశ్‌గౌడ్

రాజకీయ కుట్రలో భాగంగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 650 మంది నేతలతోపాటు బీజేపీ, టీడీపీ నేతల ఫోన్లనూ అప్పటి ప్రభుత్వం ట్యాప్ చేసిందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2023 ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు తల్గొగ్గి అప్పటి సీఎస్ సోమేశ్‌కుమార్, డీజీపీ, హోం సెక్రటరీ ఫోన్ ట్యాపింగ్ జరిపించారని ఆరోపించారు. హోదా లేని ప్రభాకర్‌రావును ఐజీ హోదాలో ఎస్ఐబీలో కూర్చోబెట్టి ఫోన్ ట్యాపింగ్ చేయించారని పేర్కొన్నారు. తమను నక్సలైట్ల సానుభూతిపరులుగా చూపిస్తూ ఫోన్లను ట్యాప్ చేశారని చెప్పారు. కాగా, సిట్ అధికారులకు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తనను రాజకీయంగా అణగదొక్కేందుకు కుట్రలు చేసిందని, తనతోపాటు, అనుచరులు, డ్రైవర్ ఫోన్ కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా గెలవకుండా అప్పటి అధికార బీఆర్ఎస్ నాయకులు కుట్రతో ఫోన్ ట్యాపింగ్ చేయించారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి మండిపడ్డారు.

# గోదావరి మిగులు జలాలతో బనకచర్ల

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టుపై ఆయన సచివాలయంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏటా గోదావరి నుంచి 3 వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని ఆయన వివరించారు. 'ప్రపంచంలోనే ఒక నదిలో ఒకే సమయంలో 50 లక్షల క్యూసెక్కులు ప్రవహించే నది గోదావరి. పోలవరం వద్ద లభ్యమయ్యే గోదావరి వరద జలాలను మాత్రమే ఉపయోగించుకుంటాం. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని మాత్రమే బనకచర్లకు తరలిస్తాం. ఎక్కడా నికర జలాలను వాడట్లేదని స్పష్టంగా చెబుతున్నాం.
ఎగువ రాష్ట్రాలకు కేటాయించిన నీటిని వాడుకునే పరిస్థితి లేదని ఆయన వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టుపై వాస్తవాలు ప్రజలకు తెలియాలని, దీనిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, గత 50 ఏళ్లుగా గోదావరి నీరు వృథాగా 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, ఇందులో 200 టీఎంసీల నీరు ఉపయోగించి బనకచర్లకు తరలించాలనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణ ఉద్దేశమని ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మూడు సెగ్మెంట్‌లుగా బనకచర్ల నిర్మాణం జరుగుతుందని, పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు.. ప్రకాశం బ్యారేజీ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు.. సెగ్మెంట్ 2: బొల్లాపల్లి నుంచి బనకచర్ల వరకు.. సెగ్మెంట్ 3.. ఇలా మూడు సెగ్మెంట్‌లలో నిర్మాణం జరుగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. బనకచర్లపై వస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయాల కోసమేనని, సాంకేతిక అంశాల కన్నా రాజకీయంపై దృష్టితోనే ఆరోపణలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తెలంగాణలో అంతర్గత రాజకీయలు కోసం బనకచర్లపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకు వెళుతోందని అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. అన్ని నియమ నిబంధనల ప్రకారమే అనుమతి తీసుకుని నిర్మాణం జరుగుతుందన్నారు. సీడబ్ల్యూసీకి ఇప్పటికే ప్రాథమిక నివేదిక ఇచ్చామని చెప్పారు. ఆమోదం లేకుండా డీపీఆర్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారని, ప్రాథమిక నివేదిక ఆమోదం తెలిపాక డీపీఆర్ ఇస్తామని మంత్రి తెలిపారు. పోలవరం, బనకచర్ల అనుమతులు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని మరోసారి స్పష్టం చేశారు. ఏపీ జలదోపిడీ అని విమర్శలు చేస్తున్నారని, వరద జలాలు ఉపయోగించు కోవడం తమ హక్కు అని, దిగువ రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ ఎగువ రాష్ట్రాల ప్రయోజనాలు... నీటి అవసరాలు తీరాక మాత్రమే వరద జలాలు ఉపయోగిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం లేదని, ప్రతి ఏడాది 3వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందన్నారు. ఒక ఏడాది 7 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోయిందన్నారు. ఇంకా వర్షాకాలం పూర్తిగా రాకుండానే సముద్రంలోకి నీరు వృథాగా పోతోందని అన్నారు. కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టులకు సరైన అనుమతి తీసుకోలేదని ఆరోపించారు. పూర్తయిన ప్రాజెక్టులకే అనుమతి లేదని, ఇంకా ప్రారంభ దశలో ఉన్న ప్రాజెక్టుల అనుమతిపై మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టును ఆపాలన్న దురుద్దేశం తమకు లేదని... సీఎం చంద్రబాబుకు అసలే లేదని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. సీతారాం సాగర్ లిఫ్ట్‌కు కూడా మొన్ననే అనుమతి వచ్చిందని, కానీ 75 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. దేవాదుల ఎత్తి పోతల పథకంతోపాటు చాలా ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారని, బీమా ఎత్తిపోతల పథకానికి కూడా సహకారం అందించారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎస్సార్ఎస్పీతో పాటు అనేక ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారన్నారు. ఈ విషయాన్ని తెలంగాణా ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. దిగువ రాష్ట్రాలకు ఉన్న హక్కుల ప్రకారం చంద్రబాబు కొన్ని ప్రాజెక్టుల విషయంలో అభిప్రాయం చెప్పారు తప్ప అడ్డుకోవాలని కాదని అన్నారు. అపెక్స్‌లో ఇరు రాష్ట్రాల సీఎంల మాటలు మినిట్స్ రూపంలో ఉన్నాయన్నారు. రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలని చంద్రబాబు చెప్పారని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు. ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు.

సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ. 11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ. 13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్‌కు అంతరాయం కలగకుండా రూ. 8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు.

అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు. ఇక, గోదావరి నదీ జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్ట్రానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్ట్రానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అలాగే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తామని చెప్పాం.. ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.. కొంచం సమయం పట్టొచ్చు కానీ చేసి చూపిస్తాం.. ఇక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం.. అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో కొత్త మండలాలకు విద్యుత్ ఏఈ కార్యాలయాలు మంజూరు చేశారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి నా కృతజ్ఞతలు.. దీంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని కలెక్టర్ లకు చెప్పాం.. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా అవసరం ఉన్న కూడా కలెక్టర్ చూసి కేటాయిస్తుంది.. వచ్చే విడతలో తప్పకుండా ఇల్లు లేని పేదల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు.

# బనకచర్లపై సర్కారు రచ్చబండ

(మొదటి పేజీ తరువాయి)

ఒత్తిడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ పథకాన్ని రూపొంది స్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా బుధవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర సచివాలయంలో లోకసభ,రాజ్యసభ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఈ సమావేశంలో ప్రత్యేక అతిధులుగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లను అహ్వానించినట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్ చేసి సమావేశానికి అహ్వానించారు అందుబాటులో ఉన్న లోకసభ సభ్యులు,రాజ్యసభ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి సమావేశంలో పాల్గొ నాలని ఆయన కోరారు. ఈ మేరకు నేడిక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు
ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,తాను 2025 జూన్ 3 న కొత్త ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్‌ను స్వయంగా కలసి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తరపున అభ్యంతరాలను లేవ నెత్తిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.
అందుకు ప్రతిగా స్పందించిన కేంద్రమంత్రి సి.ఆర్ పాటిల్ స్పందిస్తూ 2025 మే 28 న తనకు రాసిన లేఖలో గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించిన డి.పి.ఆర్ కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటి వరకు అందలేదని చెబుతూనే అది అందిన మీదట నీటి కేటాయింపులలో ప్రస్తుతం ఉన్న మార్గదర్శకాలు,ట్రిబ్యునల్ తీర్పులు,అంతర్ రాష్ట్ర ఒప్పందాలతో పాటు 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాలను పరిగణనలోకి తీసుకున్నకే సమీక్షిస్తామన్నారు.
తిరిగి 2025 జూన్ 13 న తిరిగి తాను కేంద్ర జలశక్తి మంత్రికి రాసిన లేఖలో గోదావరి-బనకచర్ల లింక్ పథకంపై అభ్యంతరాలను తెలియ పరచడం జరిగిందన్నారు. అంతే గాకుండా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులను కేంద్ర జల సంఘం నిలువరించాలని డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన ఉటంకించారు.
వీటన్నింటినీ సమీక్షించిన మీదట గోదావరి-బనకచర్ల విషయంలో భవిష్యత్ లో అనుసరించాల్సిన వ్యూహం పై బుధవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో లోకసభ, రాజ్యసభ సభ్యులతో సమావేశం ఏర్పటు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

# ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి


**ఆపరేషన్‌లో ఆదివాసీలే హతమవుతున్నారు**

**ఇది ప్రాజస్వామ్య సూత్రాలకు విరుద్ధం**

**మావోలతో వెంటనే శాంతి చర్చలు జరపాలి**

**ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో మేధావుల పిలుపు**

హైదరాబాద్,జూన్ 17(వార్త వేదిక సూర్య): ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొపెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని భారాస నేత దాసోజు శ్రావణ్ విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న సినీ నటుడు, దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల



ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే.. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమనమేనని శాశ్వత పరిష్కారం కాదన్నారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి లోబడి ఉందన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా .. నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని నటుడు ఆర్ నారాయణ మూర్తి ఫైర్ అయ్యారు పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. హైదరాబాద్ ధర్నా చౌక్‌లో శాంతి చర్చల కమిటీ మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... అణిచి వేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యమని అన్నారు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ . ఇది యుద్ధ సమయం కాదు.. చర్చలతోనే పరిష్కరించుకోవాలని మాస్కో సైప్రస్ లో అన్న మోదీ మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. మావోయిస్టులైన భారత పౌరులను చంపుతున్న మోదీ,అమిత్ షా... వీళ్లేం హిందువలని ప్రశ్నించారు. ఇదేనా రామ రాజ్యం అంటే? ఆపరేషన్ కగార్‌ను తక్షణమే ఆపేసి శాంతి చర్చలు జరపాలని అన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు ప్రొఫెసర్ హరగోపాల్. శాంతి చర్చలే అభివృద్ధికి మార్గం అవుతుందన్నారు. హై సందర్భంగా మాట్లాడిన ఆయన చర్చలతో మావోయిస్టుల సమస్యకు పరిష్కారమని అన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే ఆపడం లేదని విమర్శించారు. చర్చలతోనే మావోయిస్టు సమస్య పరిష్కారమని హరగోపాల్ అన్నారు.







## ఎంపిపిఎస్ ఆర్ కె పురం ప్రభుత్వ పాఠశాలలో విలీన మరియు బాలికల విద్యా దినోత్సవం ర్యాలీ

**సికింద్రాబాద్, జూన్ 17(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్) ఆర్ కె పురం ప్రభుత్వ పాఠశాల లోని స్థానిక స్కూల్ హెడ్ మాస్టర్ హెచ్‌ఎం బి.కల్పన ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి విలీన మరియు బాలికల విద్యా దినోత్సవం ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు బాలికల చదువు భవితకు వెలుగు, ఆడపిల్లను చదివించండి వారి సాధికారతకు తోడ్పడండి ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్జీటీ సయ్యద్ రూహీ, టి.వర్షా తదితరులున్నారు

## శ్రీరామ కాలనీ ప్రజల అభివృద్ధికి కొత్త ఆశ - జేఏసీకి కపిల్ గౌడ్ నాయకత్వం



**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 17(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గంలోని జలపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరామ కాలనీలో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటైంది. ఈ జేఏసీకి మాజీ ఎంపీటీసీ శ్రీ కపిల్ గౌడ్ (వివేకానంద గౌడ్)ను చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కపిల్ గౌడ్ మాట్లాడుతూ....శ్రీరామ కాలనీ ఏర్పడి నాలుగు దశాబ్దాలు పూర్తయ్యాయి. కానీ ఇప్పటికీ ఇది పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదు. ఈ కాలనీలో మౌలిక వసతుల కొరత, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు, కాలనీ ప్రజల ఆకాంక్షలను ప్రతినిధీకరించేందుకు జేఏసీని ఏర్పాటు చేయడం జరిగింది అని చెప్పారు. జూన్ 21 (శనివారం) న జేఏసీ సభ్యుల ఎన్నికలు జరగనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కమిటీ ప్రజల అవసరాలపై దృష్టి పెట్టి, ప్రభుత్వం వద్ద స్పష్టమైన వినతులతో నడుస్తుందని తెలిపారు. ఎక్స్–ఆర్మీ సభ్యుడు వాసుబాబు సూచనల మేరకు, జేఏసీ అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాటుచేసినట్లు చెప్పారు. “అభివృద్ధే మా ధ్యేయం. ప్రజలతో కలిసి ముందుకు సాగుతాం, అని స్పష్టం చేశారు.

## మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**మహేశ్వరం, జూన్ 17(వార్త వేదిక సూర్య):** ఐసిడిఎస్ ప్రాజెక్టు మహేశ్వరం సిడిపిఓ శాంతి ఆధ్వర్యంలో మహేశ్వరం మండలం రావిరాల గ్రామం అలాగే వివిధ గ్రామాలలో అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లల గృహాలు సందర్శించి వారి పిల్లలను తీసుకుని అంగన్ వాడి లో



జాయిన్ చేసుకోవడం జరిగింది, క్రై మీద వెంకటేష్ అంగన్ వాడి, పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శాంతి, సెక్టార్ సూపర్వైజర్ పద్మావతి, వార్డు ఆఫీసర్ మనోహర్, అంగన్ వాడి టీచర్స్, అనురాధ, ఆశ వర్కర్ దివ్య,, శివకుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు,

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌తో ఎంతోమంది పేదలకు లబ్ది

### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి

**ఎల్‌బి నగర్, జూన్ 17(వార్త వేదిక సూర్య):** చంపాపేట డివిజన్ పరిధిలోని దుర్గ భవానినగర్ కు చెందిన విజయ గుండెకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి ఆ



ఆపరేషన్ కు ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఆ చెక్కును మంగళవారం బాధిత భర్త పర్వతాలు కి అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.

# మూడేళ్ళుగా వరాంపల్లి రైల్వే గేటు వద్ద రహదారి మూసివేత

### రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన భా.జ.పా. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### స్పందించి రైల్వే అధికారులకు లేఖ రాసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

### రహదారి పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకుంటాం : రైల్వే డీజీఎం ఉదయ్ నాథ్ కోట్ల హామీ

**మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 17(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో ఉన్న శివరాంపల్లి రైల్వే గేటు సమీపంలోని రహదారి మూసివేత సమస్యపై బీజేపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. ప్రజలు మూడు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న అసౌకర్యాలపై పరిష్కారం కోరుతూ భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముందడుగు వేశారు. ఈ సమస్య పరిష్కారానికి డివిజన్ నాయకులతో కలిసి పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ను కలిసి విన్నవించగా, ఎంపీ స్పందించి రైల్వే అధికారులకు తన కార్యాలయం తరపున లేఖ రాశారు. అనంతరం మంగళవారం, శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సికింద్రాబాద్ రైల్వే జోన్ డీజీఎం ఉదయ్ నాథ్ కోట్లను మర్యాదపూర్వకంగా కలిసారు. సమస్యను సమగ్రంగా వివరించడంతో పాటు వినతిపత్రం అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ రహదారి గత 40 సంవత్సరాలుగా స్థానిక ప్రజలకు కీలకంగా ఉపయోగపడుతోంది. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని అనేక కాలనీల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు రోజూ ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం ‘రోడ్ మెయింటెనెన్స్’ పనుల పేరిట ఈ రహదారిని మూసివేశారు. అడ్డుగా గోడ కూడా నిర్మించడం వల్ల పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి అని వివరించారు. ప్రస్తుతం ప్రజలు ప్రత్యామ్నాయ మార్గంగా 5 నుంచి 6 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. ఇది



ఒక్కపక్క నిత్య ప్రయాణదారులకు ఆర్థిక భారం అయితే, మరోపక్క అత్యవసర సేవలకు గణనీయమైన జాప్యం కలుగుతోంది. 108 అంబులెన్స్ సేవలు ఆలస్యం కావడం, విద్యార్థులు కాలేజీలు, పాఠశాలలకు ఆలస్యం కావడం, పని చేయునివారు అనవసర ప్రయాణానికి లోనవడం వంటి సమస్యలు రోజూ ఎదురవుతున్నాయి, అని శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.
వినతిపత్రాన్ని స్వీకరించిన రైల్వే డీజీఎం ఉదయ్ నాథ్ కోట్ల



స్పందిస్తూ, మీ సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్నాను. సంబంధిత శాఖల అధికారుల నుండి పూర్తి సమాచారం సేకరించి తగిన నిర్ణయం తీసుకుంటాను. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని వేగంగా పరిష్కారం అందేలా చూస్తాను,అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్, సీనియర్ నాయకులు సంతు గౌడ్, మధుసూదన్ రెడ్డి, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ఆధ్యాత్మిక ఆరోగ్యానికి యోగ మార్గం

- యోగ గురువు భద్రయ్య నేతృత్వంలో శిక్షణకు విస్తృత స్పందన
- అంతర్జాతీయ యోగ దినోత్సవానికి కాటేదాన్‌లో ఘనమైన ఏర్పాట్లు
- యోగ శిక్షణతో ఆరోగ్య చైతన్యం



**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 17(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ కాటేడాన్ ప్రాంతంలో ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహిస్తూ, స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో యోగ శిక్షణ శిబిరం విజయవంతంగా నిర్వహించబడుతోంది. కాటేడాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు యోగ గురువు భద్రయ్య ఆధ్వర్యంలో ఈ శిక్షణ శిబిరం కొనసాగుతోంది.

వివిధ వయస్సుల వారూ, వృత్తుల వారూ ఈ శిక్షణలో పాల్గొంటుండటం గమనార్హం. యోగ ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి అంశాలపై ప్రామాణిక శిక్షణ అందించబడుతోంది. సూర్య నమస్కారాలు, శ్వాస నియంత్రణ క్రీయలు, శరీర దృఢత పెంపొందించే వ్యాయామాలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. శిక్షణలో పాల్గొంటున్న వారు రోజువారి జీవనంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు . ఈ సందర్భంగా యోగ గురువు భద్రయ్య మాట్లాడుతూ... ఆధ్యాత్మికతతో కూడిన శారీరక శక్తిని సమతుల్యంలో ఉంచే శాస్త్రమే యోగ.

ఇది శాంతి, స్థిరత, ఆరోగ్యం కోరే ప్రతీ మనిషికీ అవసరం. ప్రజల్లో ఆరోగ్యవేత్తపై చైతన్యం పెంచడమే మా లక్ష్యం. ప్రతి ఒక్కరు రోజూ కనీసం ఒక్క గంట యోగ సాధన చేయగలిగితే అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్న స్వామి వివేకానంద యోగ సేవా సమితి ప్రతినిధులు సభ్యులు మాట్లాడుతూ... ఈ నెల 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాము. దినోత్సవానికి సంబంధించి పెద్ద ఎత్తున ప్రజల భాగస్వామ్యాన్ని ఆశిస్తున్నాం. ప్రాంగణాన్ని యోగ చిహ్నాలతో, సందేశ బ్యానర్లతో అలంకరించనున్నాము.

ఆ రోజున ప్రత్యేక యోగ డెమో, ఆరోగ్య సదస్సులు, వైద్యుల ఉపన్యాసాలు, యోగ గురువుల ప్రదర్శనలు జరుగనున్నాయి అని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున ఈ శిక్షణ శిబిరాన్ని ఆశ్రయించడం, ఆరోగ్యంపై అవగాహన కలిగి యోగాన్ని తమ జీవితంలో భాగంగా మార్చుకుంటున్న విధానం ప్రోత్సాహకరం. శారీరక ఆరోగ్యం, మానసిక స్థైర్యం కోసం యువత, వృద్ధులు, మహిళలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనడం ఈ శిక్షణ శిబిర విజయానికి నిదర్శనం అన్నారు.

స్వామి వివేకానంద యోగ సమితి ప్రతినిధులు ఎలాప్ప, కృష్ణ, వెంకటేశ్వర రావు, రవి నేత, సురేష్ వనమాల, డాక్టర్ ప్రకాష్, మల్లేష్, శంకర్, విజయ క్ష్మి, శోభ, భారతి తదితరులు ఉన్నారు.

# ప్రజల కష్టాలపై నిర్లక్ష్యం తగదు

### మౌలిక సదుపాయాల కోసం బీఆర్ఎస్ పోరాటం : మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ కుర్మ

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 17(వార్త వేదిక సూర్య):** భారతీయ రాష్ట్ర సమితి రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ కుర్మ నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు డివిజన్‌లో ఎదురవుతున్న ప్రధాన సమస్యలపై ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డికి వినతి పత్రం సమర్పించారు.
వారు పేర్కొన్న ముఖ్యమైన అంశాల్లో ప్రధానంగా గత ప్రభుత్వ కాలంలో ప్రారంభమై మధ్యంతరంగా నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. అలాగే అనేక బస్తీల్లో ప్రధాన రహదారుల మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సరైన ప్రదేశాలకు మార్చాలని విజ్ఞప్తి చేశారు. బస్తీల్లో చెత్త తొలగింపు ప్రక్రియను మెరుగుపరచడం, డ్రైనేజ్ వ్యవస్థను ఆధునికీకరించడం, మరమ్మతులు అవసరమైన మాన్హోల్స్‌ను వెంటనే మరమ్మతు చేయించడం, మురుగు నీరు వీధులపై ప్రవహించకుండా చర్యలు చేపట్టడం వంటి అంశాలను జీహెచ్‌ఎంసీ మరియు వాటర్ & సివరేజ్ బోర్డుల అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్రేటర్‌లో అతి పెద్ద డివిజన్ అయిన



మైలర్ దేవ్ పల్లి ప్రజలకు మౌలిక సదుపాయాలపై అంత తక్కువ ప్రాధాన్యత చూపించడమంటే, ఇది ప్రజాస్వామ్యానికి చేసిన అవమానం అని నేతలు విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. వినతిపత్రంలో పేర్కొన్న సమస్యల పరిష్కారానికి సంబంధించి




జీహెచ్‌ఎంసీ, వాటర్ అండ్ సివరేజ్ బోర్డు అధికారులకు తక్షణమే చర్యలు తీసుకునేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపత్ర సమర్పణ కార్యక్రమంలో ఎడ్లపాడు సూర్యం, భాస్కర్, అశోక్ కుమార్, మల్లేష్, జి. రాజు, ప్రవీణ్, రాము, ఉప్పల్ శ్రీను, భగవాన్ దాస్, సునీల్ వంటి పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నవ యువ యూత్ క్లబ్ సహకారంతో అక్షరాభ్యాసం విజయవంతం

### బాబుల్ రెడ్డినగర్ అంగన్వాడీ కేంద్రంలో ఏ సెల్ఫీ విత్ స్టూడెంట్, అక్షరాభ్యాసం కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి : టీచర్ మాధవి

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 17(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అమ్మ మాట అంగన్వాడీ బాట వారోత్సవాల సందర్భంగా జూన్ 10 నుండి 17వ తేదీ వరకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు . ఈ క్రమంలో అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ-స్కూల్ చిన్నారులకు ఆట పాటల ద్వారా బోధన, వారికి అందే పోషకా హారంపై అవగాహన, పోషణ నాటికల ప్రదర్శనలు నిర్వహించాడం జరిగింది. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా



ర్యాలీలు, అవగాహన సభలు కూడా ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల చివరి రోజైన జూన్ 17న, రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ కేంద్రంలో నూతన విద్యార్థులతో “సెల్ఫీ విత్ స్టూడెంట్” కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మాధవి ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మాధవి మాట్లాడుతూ... అంగన్వాడీ వారోత్సవాల్లో భాగంగా జరిగే ప్రతి కార్యక్రమం చిన్నారుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుంది. ఆట, పాటల ద్వారా నేర్పిన విద్య వాళ్లలో ఆసక్తిని పెంచుతుంది. అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు పిల్లల్లో పాఠశాలపై భయం తొలగించి చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు సహాయ పడతాయి. రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ సహకారంతో ఈ రోజు చిన్నారులకు అక్షరాభ్యాసానికి అవసరమైన పాఠ్యవస్తువులు అందించగలగటం మాకు ఆనందంగా ఉంది. భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరిన్ని పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఆశిస్తున్నాం,అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో హెల్పర్, గర్భిణీ లు, బాలింతలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల ఫామ్స్ పెట్టుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక రుణాలు ఇవ్వాలి

**- జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు**




**రామన్నపేట, జూన్ 17(వార్త వేదిక సూర్య):** గొల్ల కురుమ నిరుద్యోగ యువత గొర్రెల ఫామ్స్ పెట్టుకొని ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం రామన్నపేట మండల కేంద్రంలో జిఎంపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీములో నిబంధనలు సులభతరం చేసి గొల్ల,కురుమ యువతకు గొర్రెల ఫామ్స్ ఏర్పాటు చేయాలని,దరఖాస్తులు లబ్ధిదారుల నుండి నేరుగా స్వీకరించాలని డిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.బ్యాంకు స్యూరిటీ కాకుండా సొసైటీల జమానతుతో సభ్యులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ్మ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో గొల్ల కురుమలకు రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓడ ఎక్కేదాకా ఓడ మల్లయ్య,ఒడ్డెక్కినంక బోడ మల్లయ్య అన్న రీతిగా వ్యవహరిస్తుందని విమర్శించారు.ఇప్పటికైనా గొల్ల కురుమ యువతకు గొర్రెల ఫార్మ్స్ ఏర్పాటు కోసం ప్రత్యేక రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 30న రామన్నపేటలో నిర్వహిస్తున్న గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం మండల సదస్సుకు సంఘం నాయకులు,సభ్యులు,గొల్ల కురుమలు,గొర్ల కాపర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి నగేష్,నాయకులు గొరిగె సోములు,కంకల శేఖర్,తీర్పాల మల్లేశం,గోగు లింగస్వామి,సాగర్ల శేఖర్ పాల్గొన్నారు.

# దేవాలయానికి అమ్మిన భూమి కబ్జాకు కుట్ర

**నాంచారిపేట గ్రామ గౌడ కులస్తులు తహశీల్దార్‌కు పిర్యాదు**



**మోటకొండూరు,జూన్ 17(వార్త వేదిక సూర్య):** మండలంలోని నాంచారి పేట గ్రామంలో గతంలో కంఠమహేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కోసం అమ్మిన భూమిని పైళ్ల దయాకర్ రెడ్డి అనే వ్యక్తి తిరిగి కబ్జాకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపిస్తూ గౌడ కులస్తులు తహశీల్దార్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు.

అనంతరం గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ... మా గౌడ కులస్తుల ఆరాధ్య దైవం అయిన శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న భూ పట్టాదారు పైళ్ల దయాకర్ రెడ్డి 2005 లో 8 గుంటల స్థలాన్ని ఆలయ నిర్మాణం కొరకు అమ్మి తిరిగి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపారు.

పట్టాదారుడు పైళ్ల దయాకర్ రెడ్డి దగ్గర 2005లో ఆ భూమి ని కొనడం జరిగిందని 2008- 2009 లో ఆలయ నిర్మాణం చేయడం జరిగిందని, 2018లో గ్రామకంఠంలో నమోదు కావటం జరిగిందని తెలియజేశారు. ఇప్పటివరకు పట్టాదారుని పాస్ పుస్తకంలో నుండి ఆ 8 గుంటల స్థలం తొలగించకపోవడంతో ఇదే అవకాశంగా తీసుకొని ఆలయ భూమిని కబ్జా చేసేందుకు పైళ్ల దయాకర్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని పిర్యాదులో పేర్కొన్నారు.పట్టాదారుని పాస్ పుస్తకం నుండి ఆలయానికి అమ్మిన సదరు భూ వివరాలను తొలగించాలని, ఆలయాన్ని ఆలయ భూమిని కబ్జాదారుల కొరలనుండి కాపాడాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కల్లూరి సత్యనారాయణ గౌడ్, పోతగాని సత్యనారాయణ గౌడ్, పోతగాని గోపాల్ గౌడ్, శిగ అంజయ్య గౌడ్, పోతగాని వెంకటేష్ గౌడ్, పోతగాని భాస్కర్ గౌడ్, పోతగాని సాయిలు గౌడ్, పోతగాని బాలయ్య గౌడ్, గణగాని నాగరాజు గౌడ్, పోతగాని శ్రీనివాస్ గౌడ్, పోతగాని అమరేందర్ గౌడ్, పోతగాని రామకృష్ణ గౌడ్, పోతగాని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

**ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు తగ్గించాలి: ఏఐవైఎఫ్**



**యాదగిరిగుట్ట టౌన్, జూన్ 17(వార్త వేదిక సూర్య):** యాదగిరిగుట్ట మండలంలో ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు తగ్గించాలని మరియు గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత యువజన సమైక్య(ఏఐవైఎప్) ఆధ్వర్యంలో ఎంఈఓ వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు నర్సరీ,ఎల్కేజీ యూకేజీ విద్యార్థులకే విద్యా సంవత్సరానికి దాదాపు 20వేల ఫీజులు తీసుకోవడం దారుణం అన్నారు.విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు విక్రయించకూడదని నిబంధనలు ఉన్నా పట్టించుకోకుండా పాఠ్యపుస్తకాలు అధిక రేట్లకు అమ్ముతున్నారు. విద్యార్థులు వేసుకునే డ్రెస్సులను సైతం విక్రయిస్తున్నారు, పాఠశాలకు సంబంధించిన ఐడీ కార్డులను ఇతర సామాగ్రి సైతం అత్యధిక రేట్లకు అమ్మడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం అవుతుందన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్నటువంటి విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.గుర్తింపు లేని పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్ నాయకులు అనంతుల నరసింహ,పాకలపాటి రాజు, రావుల శీను,సంగీ అరవింద్,కంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.



## దత్తప్పగూడెం, పాలడుగు గ్రామాలలో సిసి రోడ్లను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

**మోత్కూరు, జూన్ 17(వార్త వేదిక సూర్య):** మండలంలోని దత్తప్పగూడెం, పాలడుగు గ్రామాలలో సీసీ రోడ్లు నాణ్యత పాటించటం లేదని ఇటీవల భా.జ.పా నాయకులు ఆ రోడ్లను పరిశీలించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం నాడు ఆ రెండు గ్రామాలకు క్వాలిటీ కంట్రోల్ అధికారులు డి.ఈ మంగులాల్ , క్యూ సి.ఏ ఈ. శ్రీకాంత్ రావు ,ఏఈ మల్లేశం వెళ్లి రోడ్లను పరిశీలించారు. రోడ్లు నాణ్యత పాటించని కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దెబ్బతిన్న రోడ్లను వెంటనే తిరిగి మళ్లీ మరమ్మతులు చేయడంలో ఇరువైపులా మట్టిని పోసి ప్రజలకు ఇబ్బందులు కాకుండా ఆదేశించినట్లు తెలిసింది.. ఈ కార్యక్రమంలో వారి వెంట భా.జ.పా మండల అధ్యక్షులు గూదె మధుసూదన్ యాదవ్ మండల నాయకులు గుంటి సతీష్ , నాయిని ఉపేందర్, కొంపెల్లి గణేష్, సుతార వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






## తడి,పొడి చెత్తను వేర్వేరు చేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలి

**మోత్కూరు, జూన్ 17(వార్త వేదిక సూర్య):** మున్సిపాలిటీలలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ, వార్డులో తడి పొడి హానికరమైన చెత్తను వేర్వేరు చేసి పురపాలక పారిశుద్ధ కార్మికులకు పట్టణ ప్రజలు అందించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్‌లు అన్నారు.

మంగళవారం నాడు వందరోజుల ప్రణాళికలో భాగంగా 8వార్డులో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి, మెస్మా సిబ్బంది, ఆర్.పి.లు పారిశుధ్య సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ ధర్నాకు బయలుదేరిన నాయి బ్రాహ్మణులు




**రామన్నపేట, జూన్ 17(వార్త వేదిక సూర్య):** తెలంగాణ నాయి బ్రాహ్మణుల ఉచిత కరెంట్ పెండింగ్ బిల్లులు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ మంగళవారం జరిగే ఇందిరాపార్క్ ధర్నాకు రామన్నపేట నాయి బ్రాహ్మణులు బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపర్తి గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత కరెంటు బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఉచిత విద్యుత్ పథకం ఎల్ టి -2 కేటగిరి నుండి ఎల్ టి- 4 కేటగిరిగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దోమలపల్లి అంజయ్య, వేముల మల్లేశం, జంపాల రాము, రాపర్తి రవి, రాచకొండ రాజేష్ కుమార్, దడకోజు నాగరాజు, రాచమల్ల శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.






## సంరక్షణ యూత్ చేయూత



**రామన్నపేట, జూన్ 17(వార్త వేదిక సూర్య):** రామన్నపేట పట్టణ కేంద్రంలో సంరక్షణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన మోటే రాజమల్లు కుటుంబానికి మంగళవారం సంరక్షణ యూత్ అధ్యక్షులు మోటేగణేష్ ఆధ్వర్యంలో 10000 వేలు రూపాయలు అందించినారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ మోటో రాజ మల్లు కుటుంబానికి అండదండగా ఉంటా మనీ ,నిరుపేద కుటుంబమైన రాజమల్లుకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.ప్రభుత్వం స్పందించి రాజమల్లు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఈతాపుల రాజు, మిరియాల మల్లేష్, మోటి రమేష్, మోటి మహేష్, బండ గణేష్, మోటే నరసింహ, మోటే బీరు మల్లు, కొండే మల్లేష్, మోటే యాదగిరి, మోటే నరేష్, కాట0 రమేష్, గొరిగే విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితోనే రైతుల సమస్యల పరిష్కారం...




**మోత్కూరు, జూన్ 17(వార్త వేదిక సూర్య):** భూభారతి రెవిన్యూ సదస్సులతో రైతుల సమస్యల పరిష్కారం కానుందని తహశీల్దార్ పి. జ్యోతి అన్నారు. మంగళవారం నాడు దత్తప్పగూడెం గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎం.ఉపేందర్, ఆర్.ఐ. లు జె.సుమన్, శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంల్లు ఇంద్ర కుమార్, ప్రభుదాస్, రెవెన్యూ సిబ్బంది బుంగ చరణ్ రాజ్, మాదాసు నర్సింహ్మ, మౌనిక , స్వామి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సలహాలపై అవగాహన కలిగించిన శ్రీశైలం



**యాదాద్రి,జూన్ 17(వార్త వేదిక సూర్య):** భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని రైతు వేదిక లో అగి) లీగల్ ఎయిడెడ్ క్లినిక్ లో జిల్లా న్యాయి సేవ అధికార సంస్థ అదేశాను శారం పారా లీగల్ వాలంటికీ కానుగంటి శ్రీశైలం రైతు వేదికలో హాజరై వచ్చిన రైతులకు భూ చట్టాలపై రైతులకు అందరు ప్రతి ఒక్కరికి న్యాయి సేవలు అందలని రైతులకు అందరు హక్కులు గురించి చట్టాల ద్వారా అందే సేవలనీ వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు సివిల్ క్రిమినల్ చట్టాలపై పట్ల అందరు అహగాహన కలిగి ఉండి ఉచిత న్యాయ సేవలను అందరు ఉపయోగించుకోవాలని అన్నారు. అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించి జిల్లా న్యాయి సేవ అధికార సంస్థలు న్యాయ సలహా తెలిసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 10 మంది రైతులు తదితరులు. పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 17/06/2025, మంగళవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 23,19,119/-**

**శ్రీ స్వామి వారికి 1000 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 50,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,20,238/- |
| కైంకర్యములు | - | 4,201/- |
| సుప్రభాతం. | - | 8,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 97,800/- |
| వ్రతాలు | - | 69,600/- |
| వాహన పూజలు | - | 4,200/- |
| VIP దర్శనం | - | 2,40,000/- |
| ప్రచారశాఖ | - | 12,350/- |
| పాతగుట్ట | - | 15,520/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,35,500/- |
| యాదఋషి నిలయం | - | 1,01,138/- |
| సువర్ణ పుష్పార్చన | - | 62,916/- |
| శివాలయం | - | 7,300/- |
| శాశ్వత పూజలు | - | 45,000/- |
| పుష్కరిణి | - | 600/- |
| ప్రసాదవిక్రయం | - | 10,01,510/- |
| లాకర్స్ | - | 440/- |
| అన్నదానం | - | 62,054/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 1,79,852/- |
| ఇతరములు | - | Nill |








## మంత్రి వివేకను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చౌటుప్పల్, జూన్ 17(వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర కార్మిక, యువజన, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని చౌటుప్పల్ మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ముప్పిడి సైదులు గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, పార్టీ సీనియర్ నాయకులు ఉండాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 17(వార్త వేదిక సూర్య):**
సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఉప్పల యాదగిరి గారు కొద్దిరోజుల క్రితం మరణించగా నిరుపేద కుటుంబం కావడంతో బుధవారం ఆయన దశదిన




కర్మ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న గారి సహకారంతో గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం,నాయకులు పాశం కృష్ణ, ఉప్పల శ్రీనివాస్,గుండమల్ల సతీష్ కుమార్,శికిలమెట్ల ప్రభాకర్, ఉప్పల ఆంజనేయులు,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల, అంకితభావంతో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి

### ఆరెగూడెం హై స్కూల్‌ను సందర్శించిన డి ఈ ఓ సత్యనారాయణ

**చౌటుప్పల్, జూన్ 17(వార్త వేదిక సూర్య):** విద్యార్థులు తమ లక్ష్య సాధన కోసం కటోర శ్రమ, పట్టుదల, అంకితభావంతో కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కె సత్యనారాయణ సూచించారు. చౌటుప్పల్ మండలంలోని




ఆరెగూడెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం మధ్యాహ్నం డీఈవో సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ మహానుభావులు స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం, మహాత్మాగాంధీ తదితరుల జీవితచరిత్రలు అధ్యయనం చేయడం వల్ల సన్మార్గంలో నడవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణ, విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నల్లెంకి శంకరయ్య, ఉపాధ్యాయులు శ్వేత, విజయ్ ప్రతాప్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాష్ రూమ్స్ శుభ్రం చేయించండి సారు!

**నల్లగొండ,జూన్ 17 (వార్తా వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా సంక్షేమ భవనంలో వాష్ రూమ్స్ శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన





వస్తుందని, అందులోకి వెళ్లే పరిస్థితి లేదని. వెంటనే శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలి

- నియోజకవర్గంలోని ప్రతి రోడ్డు 5.5 మీటర్ల వెడల్పు ఉండాలి
- పనులు చేసే బాధ్యత మీది నిధులు తెచ్చే బాధ్యత నాది
- రోడ్ల నిర్మాణాలపై అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, జూన్ 17(వార్త వేదిక సూర్య):**
మునుగోడు నియోజకవర్గంలోని వివిధ మండలాలలో చేపట్టిన రోడ్ల నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ ల ఆధ్వర్యంలో నియోజకవర్గం లో నిర్మిస్తున్న రోడ్ల పనుల పురోగతిపై తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు.

సాగర్ రోడ్డు నుండి ముష్టిపల్లి వరకు, ముష్టిపల్లి నుండి నాంపల్లి వరకు జరుగుతున్న ఆర్ అండ్ బి రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయని కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని, నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. అంగడిపేట నుండి లెంకలపల్లి వరకు చేపట్టబోయే రోడ్డు పనులకు సంబంధించి టెండర్ ప్రొసీజర్ ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. నాంపల్లి నుండి ఇడికుడ వరకు, ఇడికుడ నుండి కమ్మగూడెం (తెరట్ పల్లి) వరకు ఉన్న పంచాయతీరాజ్ రోడ్లను, ఆర్ అండ్ బి రోడ్లుగా మార్చిన తర్వాత వాటి పనులకు సంబంధించి పురోగతిపై ఆరా తీశారు. వీటితోపాటు



నియోజకవర్గంలో హైబ్రిడ్ అన్నుటీ మోడల్ కింద ఎన్ని రోడ్లకు ప్రపోజల్స్ పంపించారనే విషయాలపై చర్చించారు.

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న పిఆర్ రోడ్ల పనుల పురోగతిపై అధికారులు, కాంట్రాక్టర్లతో చర్చించారు. ప్రస్తుతం జరుగుతున్న 57 రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయి, ఎప్పటి వరకు పూర్తవుతాయని ఆరా తీశారు. ఇవే కాకుండా మరో 34 పి ఆర్ రోడ్లు టెండరింగ్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు... ప్రస్తుతం జరుగుతున్న 89 రోడ్డు పనుల ప్రోగ్రెస్‌పై ఫోకస్ పెట్టి ప్రతిరోడ్డు 5.5 మీటర్లు వెడల్పుతో నాణ్యతతో నిర్మించాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పిఆర్ రోడ్డు 3.75 మీటర్ల నుండి 5.5 మీటర్ల వెడల్పుకి మార్చాలని అధికారులను ఆదేశించారు. నియోజక వర్గంలో ఏ రోడ్డును చూసినా 5.5 మీటర్ల వెడల్పుతో ఉండాలని సూచించారు. విడతల వారీగా నియోజకవర్గంలోని అన్ని రోడ్లను నిర్మాణం చేసుకోవాలన్నారు.

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం కోసం, ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తెప్పించే బాధ్యత నాదని, నాణ్యత రోడ్ల నిర్మాణం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లతో పాటు, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, ఆర్ అండ్ బి మునుగోడు డిఈ శరత్ చంద్ర, పి ఆర్ ఎఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీడీవోలకు, ఎంపీఓలకు పంచాయతీ ఎన్నికలపై ప్రత్యేక శిక్షణ

### - అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆధ్వర్యంలో

**యాదాద్రి భువనగిరి, జూన్ 17(వార్త వేదిక సూర్య):**
పంచాయతీ రాజ్ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ అభివృద్ధి సూచిక (PAI 2.0)లో పేర్కొన్న అంశాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధి కారులు (MPDOలు), మండల పంచాయతీ అధికారులు (MPO\T)కి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ శిక్షణలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి క్రింది తొమ్మిది ప్రధాన అంశాలపై వివరంగా అవగాహన కల్పించబడింది:

1. పేదరికరహిత జీవనోపాధి కలిగిన పంచాయతీ
2. ఆరోగ్యకర పంచాయతీ
3. టీబీ ముక్త గ్రామ పంచాయతీ
4. త్రాగునీటి సరఫరాలో స్వయం సమృద్ధిగల పంచాయతీ
5. శుభ్రమైన మరియు హరిత పంచాయతీ
6. స్వయం సమృద్ధిగల మౌలిక సదుపాయాల పంచాయతీ
7. సామాజికంగా న్యాయంగా రక్షణ పొందిన పంచాయతీ
8. మంచి పాలన కలిగిన పంచాయతీ
9. మహిళలకు అనుకూలమైన పంచాయతీ

గ్రామ స్థాయిలో మొత్తం 147 సూచికలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ద్వారా అధికారులకు పంచాయతీ అభివృద్ధి సూచిక అమలు విధానాలపై అవగాహన కల్పించడం జరిగింది.

జాతీయ స్థాయిలో మన జిల్లా గ్రామాలు ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ. శోభారాణి, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, మిషన్ భగీరథ ఈఈ పి. కరుణాకర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. మనోహర్, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు , జిల్లా సివిల్ సప్లై అధికారి డి.హరికృష్ణ, డి ఎల్ పి ఓ బి. శ్రీకాంత్ రెడ్డి మరియు అన్ని మండలాల, ఎంపీడీవోలు లు పాల్గొన్నారు.

# ఎస్‌డబ్ల్యూఎఫ్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### పోస్టర్ ఆవిష్కరణ

**నల్లగొండ,జూన్ 17 (వార్తా వేదిక సూర్య):**
ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) 4వ రాష్ట్ర మహా సభలు జూన్ 21,22 తేదీలలో ఖమ్మం నగరంలో జరుగుతున్నా యని వాటిని జయప్రదం చేయాలని ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె ఎస్ రెడ్డి, డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు.మంగళవారం నల్గొండ టిఎస్ఆర్టిసి డిపో ముందు మహాసభల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పైన ఎస్‌డబ్ల్యూఎఫ్ స్పందిస్తుందని అన్నారు. అంతేగాక ఆ సమస్యల పరిష్కారానికి తన వంతుగా పరిష్కారాలు, ప్రత్యా మ్నాయాలు, ప్రజలు ప్రభుత్వం ,యాజమాన్యాల ముందు ఉంచి వాటి అమలుకై ఆందోళనలు పోరాటాలు చేస్తుందని అన్నారు. గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీలో యూనియన్ల కార్యకలాపాలపై ఆంక్షలు విధించినప్పటికీ నిరంతరాయంగా కార్మికుల సమస్యలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘంగా ఎస్ డబ్ల్యు ఎఫ్ ఉన్నది అని అన్నారు. అంతేకాకుండా ప్రజాస్వామ్యతంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి డిపో, రీజియన్, రాష్ట్ర మహాసభలను నిర్వహించి




నాయకత్వాన్ని ఎన్నుకునే పద్ధతిని కచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు. ఆర్టీసీలో ఐక్య పోరాటాలు బలపడాలంటే ఎస్ డబ్ల్యు ఎఫ్ బలపడాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఆర్టీసీలో ఐక్య పోరా టాలు, ఆర్టీసీ పరిరక్షణ, ప్రభుత్వ విధానాల వలన వస్తున్న సమ స్యలపై ఈ మహాసభలో అనేక తీర్మానాలు ఆమోదించి పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నల్గొండ రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ ఉపాధ్యక్షులు ఎంసీ మౌళి డిపో నాయకులు గద్దర్ నరసింహ,కె యాదగిరి, శంకరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## మూడెకరాల రైతులకు తొలుత రైతుభరోసా

### 1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల



**ఖమ్మం,జూన్ 17(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









# వెలిమినేడు అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం

**పాల్గొన్న వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏను రఘుమారెడ్డి**

**చిట్యాల రూరల్, జూన్ 17(వార్త వేదిక సూర్య):** ఐసీడీఎస్ నిర్వహించిన అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున వెలిమినేడు గ్రామంలో 3 సంవత్సరాలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి గానూ అంతటి పారిజాత నరసింహ గౌడ్ గ్రామంలోని అంగన్వాడి



కేంద్రాలకు పలకలను బహుకరించారు. వీరితోపాటు బైకాని మాధవి శ్రీశైలం లు ప్రీ స్కూల్ మెటీరియల్ అందించారు.
ఈ కార్యక్రమంలో వెలిమినేడు వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి పాల్గొనడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలపరిచేందుకు అంగన్వాడి కేంద్రాల ద్వారా మూడు సంవత్సరాల నిండిన బాల బాలికలకు ప్రత్యేకమైన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారు అని అన్నారు. ఈ విధానం ద్వారా బాలబాలికలు ఆడుతూ పాడుతూ అక్షరాల నేర్చుకుని వారి ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఉందని అన్నారు. వారితోపాటు కాటం సత్తయ్య,దేశబోయిన మల్లేష్, జహంగీర్, బైకానీ అండాలు, ప్రధానోపాధ్యాయురాలు పారిజాత, ఉపాధ్యాయురాలు వాణీ, అంగన్వాడి టీచర్లు పి రేణుక యం. అండాలు, పి. పద్మ,వి సునీత,యు. ధనలక్మి,బి. నాగేంద్రమ్మ తోపాటు చిన్నారుల తల్లి తండ్రులు, గర్భిణీ భాలిలంతలు పాల్గొనడం జరిగింది.



# విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ, జూన్ 17 (వార్తా వేదిక సూర్య):** విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, చందంపేట మండలం చిత్రీయాల్ గ్రామ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.



ఎం ఈ ఓ చందర్ తో మాట్లాడుతూ యూనిఫామ్, బుక్కులు పంపిణీ చేశారా? లేదా అని అడిగారు.ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చాక్లెట్లు పంపిణీ చేసి బాగా చదువుకోవాలని సూచించారు.అంతకుముందు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ,ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు . చందం పేట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్, వైద్య సిబ్బందితో మాట్లాడారు..మండలంలో మాతా, శిశు మరణాల వివరాలను ,మహిళల్లో రక్తహీనత, వైద్య చికిత్సలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,మండల ప్రత్యేకాధికారి,జిల్లా మైన్స్ సహాయ సంచాలకులు జాకబ్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి డి టి డి ఓ చత్రు నాయక్, ఎంఈఓ చందర్, తహసిల్దార్ శ్రీధర్ బాబు, ఎంపీడీవో లక్ష్మి ,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.






# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

- ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి
- అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పి.డి.యస్ రైస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి, పటిష్ఠమైన చర్యలు
- సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృషి,ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల పైన అవగాహన కల్పించాలి
- ప్రతి పోలీసు వాహన నిర్వహణ మంచి కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలి
- జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్

**నల్లగొండ,జూన్ 17 (వార్తా వేదిక సూర్య):** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ మాట్లాడుతూ..పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యస్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటి కప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు.కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. https://www.cyber-crime.gov.in/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్లను కలుపుతూ ఉండే లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలిగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్లో లోపాలున్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రమాదాల నివారణ కృషి చేయాలని అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయిని ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా క్రయ విక్రయాల పైన,జూదం,పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనాన్ని మంచి కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలి అని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ వాహనాలను తనిఖీ కార్యక్రమంలో అన్నారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గల వాహనాల నిర్వహణ లోటు పాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారికి తెలియజేశారు. వాహానాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచి కండిషన్లో ఉంచు కోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు.పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంల మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించాలని అన్నారు.ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహన వేగం పరిమితికి లోబడి నడపాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్,అడిషనల్ ఎస్పీ రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.







## ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు
# త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,జూన్ 17(వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. ఇంటి నిర్మాణ దశల ఆధారంగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని తెలిపారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని దేవర కొండ మండలం, కోర్ర తండా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. కొర్ర మౌనిక అనే లబ్ధిదారు ఇంటికి వెళ్లి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం చేసుకుంటున్నది లేదని పరిశీలించారు.

అనంతరం మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణానికి సిమెంట్, ఇటుక, స్టీల్ ఎక్కడి నుండి తీసుకు వస్తున్నారని అడిగారు. ఇంటి నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ? అని అడగగా దేవరకొండ నుండి ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే సామాగ్రిని తెస్తున్నామని,ఇంటి నిర్మాణంలో తమకు ఎలాంటి ఇబ్బంది లేదని మౌనిక జిల్లా కలెక్టర్ కు బదులిచ్చారు. బేస్మెంట్ బిల్లు వచ్చిందా? అని అడుగగా ,లక్ష రూపాయలు తన అకౌంట్ లో జమయ్యాయి అని మౌనిక తెలిపారు. కాగా ఇంటి నిర్మాణం లేంటల్ స్థాయికి వచ్చినందున రెండో విడత బిల్లును వెంటనే మంజూరు చేయాలని ఆమె పక్కనే ఉన్న గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాలను ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇళ్ల యాప్లో అప్లోడ్ చేయాలని అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఇంజనీర్లను ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా ప్రారంభం చేసుకోవడం ఒక ఎత్తైతే, ఇంటి నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసుకుంటే విడతల వారిగా ప్రభుత్వం బిల్లులను వెంటనే విడుదల చేస్తుందని,నిర్మాణం పూర్తయిన ఇండ్ల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు అప్ లో అప్లోడ్ చేస్తే బిల్లుల చెల్లింపు సైతం అంతే వేగంగా జరుగుతుంది అని చెప్పారు. గతంలో ఎక్కడ ఉండేవారని? జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా, ఇంతకు ముందు గుడిసె ఉండేదని, ఆ గుడిసె ను తొలగించి దాని స్థానంలో ప్రస్తుతం ఇల్లు నిర్మించుకుంటున్నామని, తాము కూలిపని చేసుకుంటున్నామని, తమకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చి చాలా సహాయం చేసిందని, తమలాంటి వారికి ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉందని వర్షాలకు అనేక ఇబ్బందులు పడ్డామని, రేకుల గుడిసెలో వర్షం వస్తే కారేదని ,ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లు వచ్చినందుకు సంతోషంగా ఉన్నట్లు మౌనిక తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,ఇతర అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు ఉన్నారు.

# మహిళలు రక్తహీనతను నిరోధించేందుకు ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడాలి

**నల్లగొండ,జూన్ 17 (వార్తా వేదిక సూర్య):** రక్తహీనత వల్ల మహిళలు వివిధ రకాల జబ్బులకు గురయ్యే ప్రమాదం ఉందని, అందువల్ల తప్పనిసరిగా ఐరన్ ఫోలిక్ మాత్రలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. నల్గొండ జిల్లాలోనిదేవరకొండ ,నేరేడుగొమ్ము, చందంపేట ,తదితర గిరిజన ప్రాంతాలలో అవగాహన లోపం, మేనరిక వివాహాలు, మూఢనమ్మకాల వల్ల అసాధారణ పిల్లలు జన్మిస్తున్నారని,అలాగే జన్యు లోపం, సరైన చికిత్స తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల పిల్లల్లో అసాధారణ లోపాలు, సరైన ఎదుగుదల లేకపోవడం, వంటి అనారోగ్య సమస్యలు తాము గుర్తించడం జరిగిందని అన్నారు. అందువల్ల పెళ్లైన మహిళలు గర్భం దాల్చే ముందే తప్పనిసరిగా ఐరన్ ఫోలిక్ మాత్రలు తీసుకోవాలని ,అలాగే యుక్తవయస్సు బాలికల తో సహా రక్తహీనతను నిరోధించేందుకు ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడాలని కోరారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్, నేరేడుగొమ్ము మండలం ,చెంచు కాలనీని సందర్శించారు. ముందుగా చెంచు కాలనీలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .పాఠశాలలో ఉన్న విద్యార్థులు, సౌకర్యాలు, యూనిఫామ్,బుక్కుల పంపిణీ, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ఏం కావాలో మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి రాత సామర్థ్యాలను తెలుసుకొన్నారు. సరైన విధంగా రాసిన వారికి చాక్లెట్లు పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో ,ప్రత్యేకించి మారుమూల గిరిజన ప్రాంతాలలో పాఠశాలలు నిరంతరం నడవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మూయకూడదని, అవసరమైతే ఉపనియామకం పై ఉపాధ్యాయులను నియమిస్తామని చెప్పారు. కాగా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల పెచ్చులూడిపోయే దశలో ఉందని, వంటగది లేదని, మరో టీచర్ కావాలని గ్రామస్తులు కోరగా, పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలని, కనీసం 40 మంది ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం గ్రామస్తులతో జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా చెంచు కాలనీ మహిళలతో మాట్లాడుతూ.. ప్రసవాలకు ఎక్కడకు వెళుతున్నారని? అడిగారు.ఈ ప్రాంతంలో శిశుమరణాలు ఎన్ని జరిగాయని ?డాక్టర్ చందూలాల్ ను అడిగి తెలుసుకున్నారు. అసాధారణ పిల్లలు జన్మించకుండా ఉండాలంటే మేనరిక వివాహాలు చేసుకోవద్దని, మూఢనమ్మకాలు పాటించవద్దని, ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని,మహిళలు తప్పనిసరిగా ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడాలని ,రక్తహీనత ద్వారా వచ్చే వ్యాధుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. చెంచు కాలనీకి 13 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, లబ్ధిదారులు 30 రోజుల్లో నిర్మాణం ప్రారంభించాలని చెప్పారు. అదేవిధంగా కాలనీకి మంజూరైన అంగన్వాడి భవనాన్ని నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు.



దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,డిటీడీవో చత్రు నాయక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, తహసిల్దార్ ఉమాదేవి ,ఎంపీడీవో నీలిమ, ఎంఈఓ రఘు ,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# గిల్ చరిత్ర సృష్టించే అవకాశం!

## 18ఏళ్ల తర్వాత ఇంగ్లండ్‌లో సిరీస్ గెలిచే చాన్స్

విరాట్ కోహ్లీ, ధోనీ టెస్టులలో భారతదేశం అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరిగా పరిగణిస్తారు. కానీ వారు తమ సుదీర్ఘ కెరీర్‌లో ఒక్కసారి కూడా ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలవలేదు. టీమ్ ఇండియా చివరిసారిగా 18 సంవత్సరాల క్రితం కెప్టెన్‌గా వ్యవహరించాడు. భారతదేశం, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో మొదటి మ్యాచ్ జూన్ 20 నుంచి హెడింగ్లీలో జరగనుంది. అదే సమయంలో, రెండో టెస్ట్ జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లో ప్రారంభమవు శకం ఆరంభం కానుంది. ఈ మార్పు దశలో జట్టు నిర్వహణ, సెలక్షన్ కమిటీ చాలా పెద్ద పాత్ర పోషిస్తాయి. ఇప్పుడు భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI) చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని పొడిగించాలని నిర్ణయించింది.



ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ఇప్పుడు 18 సంవత్సరాల తర్వాత, టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. గిల్ కెప్టెన్సీలో భారత్ ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఇది జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్ సిరీస్‌లో గిల్ తొలిసారిగా కెప్టెన్‌గా ఆడనున్నాడు. అతనికి ఇది అంత సులభం కాదు. కానీ గిల్ జట్టులో కెఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా వంటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు, మ్యాచ్ స్వరూపాన్ని మార్చే సత్తా కలిగి ఉన్న ఆటగాళ్లు వీళ్లంతా. అటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియా ఇంగ్లండ్‌కు గట్టి పోటీనిస్తుంది. ఈ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించి సిరీస్‌ను కూడా గెలుచుకోవచ్చు. ఒకవేళ ఈ జట్టు అలా చేయగలిగితే, 18 సంవత్సరాల తర్వాత భారత జట్టు ఇంగ్లండ్‌లో సిరీస్‌ను గెలుచుకుంటుంది. భారత జట్టు చివరిసారిగా 2007లో ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. అప్పుడు రాహుల్ ద్రవిడ్ జట్టుకు తుంది. మూడో మ్యాచ్ జులై 10 నుంచి లార్డ్స్‌లో జరగనుంది. సిరీస్‌లో నాల్గో మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనుంది. అదే సమయంలో, సిరీస్‌లో చివరి మ్యాచ్ జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్‌లో జరుగుతుంది. శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్. ఇప్పుడు భారత క్రికెట్ కీలక దశలో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వంటి ముగ్గురు గొప్ప ఆటగాళ్ళు టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రక టించారు. రవీంద్ర జడేజా కూడా T20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో భారత టెస్ట్ జట్టు కొత్త క్రిక్‌బ్లాగర్ ప్రకారం, అజిత్ అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా కొనసాగవచ్చని BCCI వర్గాలు తెలిపాయి. అతని పదవీకాలం పొడిగించవచ్చని సమాచారం. కానీ దానిని నిర్ధారించడానికి బోర్డు పూర్తి ప్రక్రియను అనుసరిస్తుంది. అజిత్ అగార్కర్ జూలై 2023లో చీఫ్ సెలెక్టర్‌గా సెలెక్ట్ అయ్యాడు. ఆయన ఆధ్వర్యంలో భారత జట్టు 2024 T20 ప్రపంచ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది.



# ఇంగ్లండ్‌తో పోరుకు సిద్ధమైన యువ ఆటగాళ్ళు

భారత క్రికెట్ జట్టు దాదాపు ప్రతి ఫార్మాట్ ఈ నెల నుండి ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఇందులో ఇండియా సీనియర్, ఇండియా అండర్-19, ఇండియా-A, మహిళల జట్టు, ఇండియా దివ్యాంగ్ జట్టు ఉన్నాయి. అయితే ఇండియా-A ప్రయాణం ఇప్పుడు ముగిసింది. జూన్ 20 నుండి ఇండియా సీనియర్ జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత జూన్ 24 నుండి జూలై 23 వరకు జరిగే అండర్-19 జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఈ పర్యటనకు స్పెషల్ అట్రాక్షన్ గా వైభవ్ సూర్యవంశీ, కెప్టెన్ ఆయుష్ మాత్రే. కాగా ఈ పర్యటన కోసం జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సోమవారం గాయపడిన ఇద్దరు ఆటగాళ్ల స్థానంలో కొత్త ఆటగాళ్లను జట్టులో చేర్చారు. ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున అద్భుతంగా రాణించిన ఆయుష్ మాత్రే భారత జట్టుకు నాయకత్వం వహిస్తాడు. గత ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్ తరపున 35 బంతుల్లో సెంచరీతో సహా 252 పరుగులు చేసిన 14 ఏళ్ల పేలుడు బ్యాట్స్‌మన్ వైభవ్ సూర్యవంశీ కూడా ఈ జట్టులో ఉన్నాడు. గత సంవత్సరం UAEలో జరిగిన అండర్-19 ఆసియా కప్‌లో సూర్యవంశీ, మాత్రే భారత రన్నరప్ జట్టులో కూడా ఉన్నారు. అదే సమయంలో, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ అభిజ్ఞాన్ కుండును జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు.

ఈ ఇండియా-ఇంగ్లాండ్ అండర్-19 మ్యాచ్ లాఫ్‌బరో విశ్వవిద్యాలయంలో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ అవుతుంది. ఆ తర్వాత హెూవ్, నార్తాంప్టన్ , వోర్సెస్టర్‌లలో ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్ ఉంటుంది. దీని తర్వాత, ఇంగ్లాండ్ అండర్-19తో రెండు మల్టీ-డే మ్యాచ్‌లు వరుసగా బెకెన్‌హామ్, చెల్మ్స్‌ఫోర్డ్‌లో జరుగుతాయి.

**భారత అండర్-19 జట్టు:**

ఆయుష్ మ్హత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు, హర్వాన్ష్ సింగ్, ఆర్ఎస్ అంబ్రిస్, కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మహ్మద్ ఇనాన్, అన్మోల్జిత్, డిపెప్పు, డిపెప్పు, డిపెప్పు, డిపెప్పు, డి.

**వన్డే సిరీస్ కోసం ఇంగ్లాండ్ అండర్-19 జట్టు**

థామస్ రీవ్ (కెప్టెన్), రాల్ఫీ ఆల్బర్ట్, బెన్ డాకిన్స్, జాడెన్ డెన్లీ, రాకీ ఫ్లింటాఫ్, అలెక్స్ ఫ్రెంచ్, అలెక్స్ గ్రీన్, జాక్ హెూమ్, జేమ్స్ ఇస్బెల్, బెన్ మేయెస్, జేమ్స్ మింటో, ఐజాక్ మొహమ్మద్, జోసెఫ్ మూర్స్, సెబ్ మోర్గాన్, అలెక్స్ వేడ్.

# బుద్దే షణ్ముఖి నాగసాయి ప్రపంచ రికార్డు

ఆర్చరీ ఏషియా కప్ స్టేజ్-2లో ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ బుద్దే షణ్ముఖి నాగసాయి రెండు ప్రపంచ రికార్డులు(టీం & మిక్సీడ్) సాధించింది. ఏషియా కప్ స్టేజ్-2 అండర్ 21 ఆర్చరీ పోటీలు జూన్ 15వ తేదీన సింగపూర్‌లో ప్రారంభమయ్యాయి. ఇవి ఈ నెల 21వ తేదీ వరకు జరుగుతాయి. అయితే ఈ ఆర్చరీ పోటీలలో సోమవారం వ్యక్తిగత ర్యాంకింగ్ నిర్వహించగా, అత్యధిక స్కోరు చేసి అండర్ 21లో రెండు ప్రపంచ రికార్డులను భారతదేశం నమోదు చేసింది. ఈ రికార్డుల సాధనలో ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ బుద్దె షణ్ముఖి నాగ సాయి కీలక పాత్ర పోషించింది. నాగసాయి ఆర్చరీలో అత్యధిక పాయింట్లు నమోదు చేసి 2 రికార్డులు సొంతం చేసుకుంది. ముఖ్యంగా 350o356 = 706 పాయింట్లు స్కోర్ చేసి మిక్స్ టీం విభాగంలో రికార్డ్ సృష్టించింది. అలాగే మహిళల టీం విభాగంలో వ్యక్తిగతంగా ప్రపంచ రికార్డు సాధించింది.



## బుమ్రాకు తొలి టెస్టులో

# విశ్రాంతినివ్వండి

### ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్

ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత జట్టు.. ఆ టీమ్ తో తొలి టెస్టు ఆడేందుకు ఇంకా నాలుగు రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికీ కూడా ప్లేయింగ్ లెవన్ పై ఎలాంటి అప్డేట్ లేదు. సాధారణంగా టాస్ వేసిన తర్వాత మాత్రమే ప్లేయింగ్ లెవన్ పై స్పష్టత వస్తుంది. ఈసారి కూడా అదే తరహాను టీమిండియా ఫాలో కావచ్చు. అయితే పర్యటన ప్రారంభానికి ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో చెప్పినట్లుగా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఈ సిరీస్ లో కేవలం 3 మ్యాచ్ లు మాత్రమే



ఆడే అవకాశముంది. అయితే తన ఏయే టెస్టుల్లో బరిలోకి దిగాలనే దానిపై టీమ్ మేనేజ్మెంట్ మల్లగుల్లాలు పడుతోంది. తాజాగా దినిపై ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్ వ్యాఖ్యానించాడు. ఫలానా టెస్టుల్లో ఆడించాలని టీమిండియాకు సూచించాడు.. బుమ్రాకు తొలి టెస్టులో విశ్రాంతినిచ్చి, తర్వాత జరిగే రెండు టెస్టుల్లో ఆడిస్తే బాగుంటుందని హాగ్ తెలిపాడు. ఇందుకు సంబంధించిన వ్యూహాన్ని కూడా వివరించాడు. తొలి టెస్టులో బుమ్రా లేకపోవడం వల్ల అతనికి తగినంత విశ్రాంతి లభిస్తుందని, తొలి టెస్టు ఫలితంతో రెండో టెస్టులో బరిలోకి ఎలా ఆడాలనేదనిపై ఒక స్పష్టత వస్తుందని పేర్కొన్నాడు. ఇక బుమ్రా వరుసగా రెండు టెస్టుల్లో బరిలోకి దిగితే ఇంగ్లాండ్ జట్టు ఒత్తిడిలో పడిపోతుందని, దాంతో టీమిండిమా పని కాస్త సులభం అవుతుందని వ్యాఖ్యానించాడు. ఆ తర్వాత మిగిలిన రెండు టెస్టుల్లో ఏ టెస్టుల్లో ఆడించాలనేది టీమిండియా మేనేజ్మెంట్ నిర్ణయం అప్పటి పరిస్థితులను బట్టి తీసుకోవాలని సూచించాడు. వెన్ను నొప్పి కారణంగా బుమ్రా కెరీర్ కు బ్రేక్ పడింది. చాలా కాలం పునరావసం తర్వాత తను అంతర్జాతీయ క్రికెట్లోకి బరిలోకి దిగాడు. గతేడాది ప్రారంభమైన బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో ఆడి సత్తా చాటాడు. 32 వికెట్లతో ఆసీస్ ను వణికించాడు. అయితే ఐదో టెస్టులో గాయపడి దాదాపు నాలుగు నెలలపాటు క్రికెట్ కు దూరమయ్యాడు. అందుచేత అతనిపై వర్క్ లోడ్ పడకుండా, తెలివిగా కొన్ని మ్యాచ్ లలో ఆడించాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ టూర్ లో మూడు మ్యాచ్ ల్లో మాత్రమే బుమ్రా ఆడనున్నాడు. ఇక ఈ టూర్ ద్వారా భారత 37వ టెస్టు కెప్టెన్ గా శుభమాన్ గిల్ నిలవనున్నాడు. రోహిత్ శర్మ నుంచి తను వారసత్వాన్ని స్వికరించనున్నాడు. రోహిత్ తో పాటు విరాట్ కోహ్లీ కూడా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. దీంతో వీరిద్దరి స్థానాలను భర్తీ చేయాలని పలువురు క్రికెటర్లు తహతహ లాడుతున్నారు. ముఖ్యంగా కరుణ్ నాయర్ లాంటి వెటరన్ క్రికెటర్ చాలా కాలం తర్వాత వచ్చిన అవకాశాన్ని రెండు చేతులా యూజ్ చేసుకుని, జట్టులో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలని భావిస్తున్నాడు. అలాగే మరికొంత మంది తమ లక్కును పరీక్షించుకోనున్నారు.



# 5 బంతుల్లో 5 వికెట్లు..

### సత్తాచాటిన స్పిన్నర్ దిగ్వేశ్ రాఠి

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ స్పిన్నర్ దిగ్వేశ్ రాఠి మరోసారి వార్తల్లోకెక్కాడు. అయితే ఈసారి తన అద్భుత ప్రదర్శనతో వార్తల్లో నిలిచాడు. అతడు 5 బంతుల్లోనే 5 వికెట్లు పడగొట్టి ఔరా అనిపించాడు. దీనికి సంబంధించిన వీడియోను లఖ్‌నవూ ఓనర్ సంజీవ్ గొయెంకా సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఒక స్థానిక టీ20 లీగ్‌లో సోమవారం జరిగిన మ్యాచ్‌లో స్పిన్నర్ దిగ్వేశ్ అదరగొట్టాడు. ఈ లెగ్‌స్పిన్నర్ వరుసగా 5 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. దిగ్వేశ్ స్పిన్ మాయకు నలుగురు బ్యాటర్లు క్లీన్ బౌల్డ్ అవ్వగా, ఒక ప్లేయర్ ఎల్‌బీడబ్ల్యూగా పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్‌లో నాలుగు ఓవర్ల తన స్పెల్‌లో దిగ్వేశ్ 28 పరుగులిచ్చి మొత్తం 7 వికెట్లు నేలకూల్చాడు. దీంతో దిగ్వేశ్ సూపర్ పర్ఫార్మెన్స్‌ను మెచ్చుకుంటూ లఖ్‌నవూ యజమాని సంజీవ్ గోయెంకా అతడి బౌలింగ్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'స్థానిక టీ20 లీగ్‌లో దిగ్వేశ్ 5 బంతుల్లో 5 వికెట్లు తీసిన వీడియో ఇది. అతడికి ఇలాంటి స్కిల్స్ ఉండడం వల్లే ఐపీఎల్- 18లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున సత్తా చాటి వెలుగులోకి వచ్చాడు' అని గొయెంక రాసుకొచ్చారు. 'దిగ్వేశ్ రాఠి 5 స్టార్స్' అని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేసింది. కాగా, ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో దిగ్వేశ్ తన ప్రదర్శనతో కంటే వివాదాలతోనే ఎక్కువగా ఫేమస అయ్యాడు. వికెట్ పడగొట్టిన అనంతరం అతడు చేసుకునే సిగ్నేచర్ సెలబ్రేషన్స్ కాంట్రవర్సీ అయ్యింది. దీంతో ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ అతడికి మూడుసార్లు ఫైన్ కూడా విధించింది. ఓవరాల్‌గా ఈ సీజన్‌లో దిగ్వేశ్ 13 మ్యాచ్‌ల్లో 14 వికెట్లు పడగొట్టాడు. 2024లో జరిగిన మెగావేలంలో లెగ్ స్పిన్నర్ దిగ్వేశ్‌ను లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది.

# సినీ వార్తలు



## ‘అఖండ 2: తాండవం’ ఆర్‌ఎఫ్‌సీలో షూటింగ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ ‘అఖండ 2: తాండవం’ కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు.


ఈ హై-ఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుదని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు.

ఇటివలే జార్జియాలోని గ్రాండ్ లోకేషన్స్‌లో కీలకమైన యాక్షన్ సీన్స్ ని షూట్ చేశారు. నేటి నుంచి ఆర్‌ఎఫ్‌సీలో ‘అఖండ 2’ కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణతో పాటు యూనిట్ అంతా పాల్గొంటున్నారు. సినిమాలోని చాలా కీలకమైన సన్నివేశాలని చిత్రీకరించనున్నారు. బాలకృష్ణ పుట్టినరోజుకు సందర్భంగా రిలీజ్ చేసిన టీజర్ కు నేషనల్ వైడ్ గా సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చింది. రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టీజర్ అదరగొట్టింది. టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తుంది. డైనమిక్ ఆది పినిశెట్టి ఇంటెన్స్ పాత్రని పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. సంగీత సంచలనం థమన్ సంగీతం అందిస్తున్నారు, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సి. రాంప్రసాద్ డీవోపీగా పని చేస్తున్నారు. ఎడిటర్ తమ్మిరాజు. ఎ.ఎస్. ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.



## “రాజా సాబ్”కి ఆకర్షణగా భారీ హారర్ సెట్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ “రాజా సాబ్”. ఈ సినిమా డిసెంబర్ 5న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. “రాజా సాబ్” సినిమాకు వేసిన భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణ కాబోతోంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను రూపొందించారు. ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు. “రాజా సాబ్” హవేలీ సెట్ గురించి ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ స్పందిస్తూ - హవేలీలోని ప్రతి అడుగు ఒక ఎమోషన్ ను వ్యక్తీకరిస్తుంది. చూసేందుకు మాత్రమే హాంటెడ్ హౌస్ లా ఉండటం కాదు. హాంటెడ్ హౌస్ లో మనమంతా ఉన్న ఫీల్ కలిగిస్తుంది. ఈ హవేలీ చూస్తుంటే మీకు కథలోకి వెళ్లిన అనుభూతి కలుగుతుంది. అన్నారు. హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా “రాజా సాబ్” ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో నటిస్తుండటంతో “రాజా సాబ్” సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.



## ‘8 వసంతాలు’ విజువల్లీ పొయెటిక్, హార్ట్ టచ్చింగ్ ట్రైలర్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ‘8 వసంతాలు’ ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్-సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని , వై. రవిశంకర్ నిర్మించారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. గ్లింప్స్, టీజర్లు, పాటలు స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. సినిమా థియేట్రికల్ ట్రైలర్ ని రిలీజ్ చేశారు. ‘ఆడవాళ్లు నిప్పు పట్టకూడదు. అంత్యక్రియలకి కర్మ కాండలకు వాళ్లు పనికిరారు” అంటూ ఓ క్యారెక్టర్ చెప్పిన మాటలకు “పేగు పంచి ప్రాణం పొయ్యగలిగిన వాళ్ళం.. చితిముట్టించి మోక్షం ఇప్పించలేమా”అంటూ అనంతిక బదులు చెప్పిన సన్నివేశంతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. ఇది కేవలం ఒక మహిళ ప్రయాణం కాదు, సమాజంలో చెరపాల్సిన మూఢనమ్మకాలకు ఎదురు నిలిచే కథని ట్రైలర్ చూస్తే అర్థమౌతోంది. తండ్రి చేతే మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతూ, ఆనందం, ప్రేమ, విషాదం లాంటి అనుభూతులతో అనంతిక ప్రయాణం సాగుతుంది. ప్రతి వసంతం ఒక కీలక మలుపు. ఆమె ఒక కుమార్తెగా మొదలై, కొన్ని విధానాలను ఎదిరించే ధైర్యవంతురాలిగా మారడాన్ని ట్రైలర్ అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది.

అనంతికా సనీల్‌కుమార్ తన పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయారు. ఆమె క్యారెక్టర్ లో ఎమోషన్స్ ని చాలా చక్కగా ప్రజెంట్ చేశారు. ఒక మటన్ షాప్‌లో జరిగే యాక్షన్ సీన్ ఆమె ధైర్యానికి ప్రతీకగా నిలుస్తుంది. హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల ముఖ్య పాత్రలలో ఆకట్టుకున్నారు. వీరి పాత్రలు కూడా కథకు అర్థవంతమైన బలాన్నిస్తాయి. లోతైన కథలు చెప్పడంలో పాపులరైన దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి కథనాన్ని కవిత్వం లాగా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీ ప్రతి భావోద్వేగాన్ని అద్భుతంగా క్యాప్చర్ చేస్తుంది. హెషామ్ అబ్దుల్ వహాబ్ సంగీతం మనసుని తాకేలా వుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు అత్యుత్తమంగా వున్నాయి. ఆర్ట్ డైరెక్షన్ అరవింద్ ములే, ఎడిటింగ్ శశాంక్ మాలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బాబాసాయి కుమార్ మామిడిపల్లి.

## ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ హైదరాబాద్‌లో టాకీ పార్ట్ షూటింగ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ ‘ఆంధ్రా కింగ్ తాలూకా’. మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్ చేస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన సూపర్ స్టార్ సూర్యకుమార్ అనే పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లోని అల్యూమినియం ఫాక్టరీలో జరుగుతోంది. ఈ షెడ్యూల్ లో రామ్, ఉపేంద్ర పాల్గొంటున్నారు. కీలక టాకీ పార్ట్ షూట్ చేస్తున్నారు. రామ్, ఉపేంద్ర కాంబినేషన్ లో వచ్చే ఈ సీన్స్ సినిమాలో మేజర్ హైలెట్ గా ఉండబోతున్నాయి. ఈ సినిమాలో రామ్ ఇప్పటివరకు చేయని ఒక యూనిక్ క్యారెక్టర్ ని చేస్తున్నారు. ఇటివలే రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. దర్శకుడు మహేష్ బాబు పి ఈ సినిమా కోసం యూనిక్ కథని రాశారు. ఈ సినిమా ఆడియన్స్ కి గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది.



## కపూర్ బ్యూటీ బయోపిక్

స్త్రీ 2 సక్సెస్ తర్వాత శ్రద్ధా కపూర్ ఇంతవరకూ మరో కొత్త చిత్రానికి కమిట్ కాలేదు. స్త్రీ 2 బాక్సాఫీస్ వద్ద 800 కోట్లకు పైగా వసూళ్లు సాధించడంతో సోలో నాయికగా శ్రద్ధా కపూర్ ఇమేజ్ కూడా రెట్టింపు అయింది. పారితోషికం భారీగా పెంచినట్లు వార్తలొచ్చాయి. రెమ్యునరేషన్ కుదరక ఓ రెండు ప్రాజెక్ట్ లు కూడా వదులు కున్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే కొత్త సినిమాల కమిట్ మెంట్ విషయంలో ఆలస్య మవుతున్నట్లు కనిపించింది. అయితే తాజాగా శ్రద్ధా కపూర్ మరో లేడీ ఓరియేంటెడ్ చిత్రానికి కమిట్ అయింది. ఛావాతో సంచలనం సృష్టించిన లక్ష్మణ్ ఉట్టేకర్ టేకప్ చేసిన ప్రాజెక్ట్ కావడంతో శ్రద్ధా కపూర్ మరో ఆలోచన లేకుండా ఒప్పుకు న్నట్లు తెలుస్తోంది. జానపద ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన మహారాష్ట్ర గాయని, నృత్యకారిణి విఠాబాయి నారాయణ్ గావ్ కర్ జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఈ బయోపిక్ కేవలం ఓ నర్తకి గురించి మాత్రమే కాదు. పురుషాధిక్య ప్రపంచంలో సరిహద్దులను చెరిపేసి రాబోయే తరాలకు జానపద కళల గురించి తెలియజేసే గొప్ప మహిళ గురించి ఇందులో చెప్పబో తున్నారు. ఈ కథ , పాత్ర తో పాటు దర్శకుడి ట్రాక్ రికార్డు చూసిన శ్రద్ధా కపూర్ మరో ఆలోచన లేకుండా కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఛావా విజయంతో లక్ష్మణ్ ఉట్టేకర్ పేరు దేశ వ్యాప్తంగా మారి మ్రోగిపోయింది. ముఖ్యంగా ఇలాంటి కథలు తీయాలంటే ఆయనకే సాధ్యమంటూ హిందు వర్గం బలంగా విశ్వశిస్తుంది. ఇంతవరకూ వెండి తెరపై ఎన్నో రకాల బయోపిక్‌లు చూసినా మరఠా యోధిడి బయోపిక్ మాత్రం సినిమా చరిత్రలో నిలిచిపోయేంత గొప్పగా తీయడంతోనే అంతటి ఖ్యాతికి కారకుడయ్యాడు.



## “తమ్ముడు” నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ “తమ్ముడు”. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

జూలై 4న “తమ్ముడు” సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ‘భూ అంటే భూతం..’ రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు. తన మేనకోడలిని ఆడిస్తూ కథానాయకుడు పాడే సందర్భంలో ‘భూ అంటే భూతం..’ పాటను చిత్రీకరించారు. ఈ పాటను అజనీష్ లోకనాథ్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి ఆకట్టుకునేలా పాడారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**